క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా బాలరాజ్



భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా భువనగిరికి చెందిన పిట్టల బాల రాజ్‌ను నియమిస్తూ శుక్రవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ లాల్ జీ దేశాయ్, తెలంగాణ కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు మద్దెల జితేందర్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బాలరాజ్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, కృష్ణ యాదవ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ముల్తానీషా, నర్సింహ, డాకూరి ప్రకాష్, వినోద్ కుమార్, శ్రీనివాస్, శ్రీను, వర్రే నర్సింహ, వినోద్, పార్వతి మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామకమిటీ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాజీసర్పంచ్ నర్ర నర్సింహ, ప్రధానకార్యదర్శిగా గంగదేవి జంగయ్యలు ఎన్నికయ్యారు. బూత్ కమిటీ సభ్యులుగా కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, పినికేశి రాంరెడ్డి, వట్టి మధుసూదన్ రెడ్డి, అవనగంటి అనంతరెడ్డి, చింతల అనిల్ రెడ్డి, వెల్గ బుచ్చిరెడ్డి, రూపని రాజు, వెంకటేష్, నీల స్వామి, దామోదర్, నకిరేకంటి నర్సింహ, దర్వన్, రూపని గంగయ్య, నర్ర మల్లేష్, శిరసు మహేష్, నర్ర శ్రీను, రూపని రవి, పల్లపు కిష్టయ్య, నన్నూరి నర్సిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సత్తిరెడ్డిలను ఎన్నుకున్నారు. సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ధర్నె భాస్కర్, నకిరేకంటి కుమార్, రమేష్, వెంకటేశం, శంకరయ్య, వెంకటేష్, చింతల సత్తిరెడ్డి, వెల్గ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ సంఘం కమిటీ..

మోత్కూరు : పాస్టర్స్ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని కర్మెల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాపర్తి సైమన్, ప్రధాన కార్యదర్శిగా బాకి పరంజ్యోతి, కోశాధికారిగా వరికుంటల విజయరాజ్, ఉపాధ్యక్షుడిగా ఎల్.రఘు, గౌరవ అధ్యక్షుడిగా యేసయ్య, జాయింట్ సెక్రెటరీగా ఫాల్‌లను ఎన్నుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ సమక్షంలో ఏకగ్రీవ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మందుల బాబురావు, కార్యదర్శి రమేష్, ఎలక్షన్ కమిటీ మెంబర్ సీమోన్, రాజరత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మోత్కూరు : గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మండలంలోని రాగిబావి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం మెండు శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయక పోవడం దారుణమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, శాఖ కార్యదర్శి ఎన్నం వెంకట్‌రెడ్డి, పానుగుల గోపిచంద్, బాసాని సత్తమ్మ, ఎన్నమ్ కళమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం, గుజ్జ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దూసరి శ్రీశైలం, బొమ్మగాని రఘు, నీల యాదయ్య, కిరణ్, ఐలయ్య, అంజయ్య, మారయ్య,సాయికుమార్, ముత్యాలు, యాద య్య, లింగస్వామి తదితరులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గుండాల : నవంబర్ 5న ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న మాదిగల యుద్ధ భేరి మహా సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మహా సభకు సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందుల శ్రీరాములు, కె.యాదగిరి, మహేష్, శివ, సందీప్, అరవింద్, నత్తి బాబు, మల్లయ్య పాల్గొన్నారు.

అక్రమ కేసు నమోదు చేయించడం తగదు

ఆలేరురూరల్ : ఐసీడీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ వన్ అధికారి సూర్యకళపై ఆలేరు ఎమ్మెల్యే భర్త గొంగిడి మహేందర్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి, వేధించడం తగదని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్క వెంకటేష్, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటి కో కన్వీనర్ ఎండీ సలీం అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే అయి ఉండి నియోజకవర్గంలో మహిళా ఉద్యోగిపై అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి ప్రవీణ్, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌటుప్పల్, మంధోళ్లగూడెం, నేలపట్ల, ఎస్.లింగోటం, జైకేసారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో కో-ఆపరేటివ్ మానిటరింగ్ అధికారి ఎండీ.జమాల్, స్థానిక ఏఎంసీ కార్యదర్శి ఎల్లయ్య, సింగిల్‌విండో సీఈఓ ఎరుకల రమేష్, ఏఈవోలు కె.వెన్నెల, దబేరా, ఎం.శంకరయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఓ సుబ్బూరి సుజాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్య, బంగారి, కమలమ్మ, బుచ్చేందర్ ఉన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ బంధం అధ్యక్షురాలు బుషిపాక ఝాన్సీ, ఏపీఎం ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రైవేట్ కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి దళారుల చేతిలో మోసపోవద్దన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ హరిబాబు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

నాణ్యమైన ధాన్యాన్నే తీసుకురావాలి

వలిగొండ : రైతులు నాణ్యమైన ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతుధర పొందాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వాయిద్, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏఈఓ శృతి, మార్కెట్ సూపర్‌వైజర్ రమేష్, అమరేందర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

మద్దతు ధర పొందాలి

భువనగిరిరూరల్ : మండలంలోని తుక్కాపూర్, బొమ్మయిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లస్టర్ అధికారి కె వెంకట్ రెడ్డి, ఏ ఈ ఓ మౌనియ, బ్యాంకు సీఈఓ రామలింగా చారి, సిబ్బంది మల్లేష్, రైతులు అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్: మాట్లాడుతున్న ఏఓ సుజాత



వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి



మోత్కూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బుషిపాక ఝాన్సీ

హామీలన్నీ నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌దే

తుర్కపల్లి: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా పథకాలను తీసుకువచ్చిందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేసి తాగు , సాగునీటి ఇబ్బందులు తొలగించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాగర్ల వాణిపరమేశ్‌యాదవ్, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మెన్ బీకునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీయస్ చైర్మెన్ నర్సింహ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వినిఖిల్, భాస్కర్ నాయక్, మాడిశెట్టి సురేందర్, భాస్కర్, కనకయ్య, లింగం, శ్రీకాంత్, అశోక్ , కిష్టయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవు

యాదగిరిగుట్ట: మోసకారి కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవని ఎన్.డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు చామల ఉదయ్ చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చాడ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కూరెళ్ల నరేష్‌గౌడ్, గౌరాయపల్లి యూత్ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీకాంత్, బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పుల్లె నరేష్‌యాదవ్, తాళ్లగూడెం బీజేపీ అధ్యక్షుడు బత్తిని మహేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ధీరావత్ రాజేష్‌యాదవ్, సింగారం బీజేపీ ఉపాధ్యక్షుడు గుర్రాల మహేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయలేని పథకాలు.. తెలంగాణాలో అమలు చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునిత గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆయా మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, యాదయ్య, జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాంరెడ్డి, వెంకటేష్, వెంకటచారి, సట్టు తిరుమలేష్, ఆరె మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బీబీనగర్: మండల కేంద్రంలోని శ్రీసాయి సంతోష్ హైస్కూల్‌కు చెందిన 2006-2007బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాంటెండెంట్ అచ్చయ్యగౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, మాజీ ఎంపీటీసీ బింగి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు అజయ్‌గౌడ్, కరుణాకర్, మహేంధర్, ప్రవీణ్, కీర్తి, వీణ, హేమలత, అరుణ, భానుప్రియ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 4,6,7,9 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి చూపించారన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తడక రమేశ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, తడక రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, గుండు రాజేశ్వరీ, కల్పన, కొమ్ము శ్యామ్, చింతకింది కిరణ్, వేముల సుమన్, హరిశంకర్, బోడ దయానంద్, సతీష్, వలందాస్ నవీన్, గణేశ్ పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

రామన్నపేట : పేదల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సర్నేనిగూడెం మాజీసర్పంచ్ రూపని గంగయ్యతో పాటు, వెల్లంకి గ్రామానికి చెందిన పలువురు యువకులు సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన గ్రామకమిటీ అధ్యక్షులు, బూత్‌కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు అసత్య ప్రచారాలు చేసిన రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రైతుబంధు, పెన్షన్లను నిలిపివేయాలని ఈసీని కోరడం దుర్మార్గమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధిని విస్మరించిన నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు పున్న వెంకటేశం, నర్ర నర్సింహ, కార్యదర్శులు పిట్ట మహేందర్‌రెడ్డి, గంగదేవి జంగయ్య, మహిళావిభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమణి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ధర్నె భాస్కర్, నకిరేకంటి ఎల్లయ్య, జినుక నర్సింహ, తలారి భిక్షం,తలారి నర్సింహ, సండ్ల నర్సింహ,శంకరయ్య, రమేష్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

అమిత్‌షాను కలిసిన 'గూడూరు'

భువనగిరి : జనగర్జన సభలో పాల్గొనడానికి శుక్రవారం సూర్యాపేటకు వచ్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, ప్రచారం, తాను నిర్మించిన రజాకార్ సిని మా గురించి చర్చించినట్లు నారాయణరెడ్డి తెలి పారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆత్మకూరు(ఎం): ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పెల్లి, కొరటికల్ గ్రామాల్లో ఫామ్ 12డీ పై అవగాహన కల్పించారు. ఫామ్-12 డీ పార్మట్ ద్వారా ఎన్నికల పోలింగ్ ముందు రోజు మొబైల్ టీం ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కును వినయోగించుకోవచ్చన్నారు. ఆమె వెంట ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): గర్భిణులు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో శుక్రవారం సభలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శ్రీవాణి, ధనమ్మ, జానకి, అండాలు, మంగతాయి, మంగమ్మ, లక్ష్మికళ, స్వప్న పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ రైతులు ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు గడిచిపోతున్న, నేటికి కాంటా చేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యాన్ని వెంటనే కాంటా చేయకుంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, నాయకులు పడమటి భూపాల్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, నక్క శ్రీనివాస్‌రెడ్డి, తోట శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, శివాజీ, కప్పల కిషన్, శివ, పాలకుర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మరు

యాదగిరిగుట్ట రూరల్: కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మహబూబ్‌పేట, మర్రిగూడెం, చొల్లేరు, వంగపల్లి, రామాజీపేట, చిన్నకందుకూరు, మైలార్‌గూడెం, పెద్దకందుకూరు, తాళ్లగూడెం, బాహుపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని, ఆలేరును అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, సర్పంచ్‌లు నమిలె రాజ్యలక్ష్మి, గడ్డం యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి సత్తిరెడ్డి, కుండె సిద్దులు, గాజుల రవికుమార్, గుర్రం బాల స్వామి, చిన్నం శ్రీశైలం, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరురూరల్ : ఈ నెల 29న ఆలేరులో నిర్వహించనున్న సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆలేరు డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్ఎన్‌లో గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతానికి తరలి వెళ్లిన మెడికల్ కళాశాలను, వంద పడకల ఆస్పత్రిని తిరిగి ఆలేరు ప్రాంతానికి తీసుకు రావాలన్నారు. రెవెన్యూ డివిజన్ చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఎండీ సలీం, ఆర్.జనార్దన్, చెక్క వెంకటేష్, కెమిడి ఉప్పలయ్య, సహదేవ్, ఖుర్షిద్‌పాషా, అశోక్, కుమార్, తుంగ బాలు, నరేష్, రవి, కిష్టయ్య, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరేశం

కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : రైతుబంధు, దళిత బంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని కునూరు, బండసోమారం, వీరవెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, మండల రైతు కన్వీనర్ కంచి మల్లయ్య, రేగు వెంకటేష్, కాటిక జంగయ్య, కునూర్ సర్పంచ్ అంకర్ల మురళి,ఆయా గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్, పాశం మహేష్, రేపాక యాదగిరి పాల్గొన్నారు. తాజ్‌పూర్ గ్రామంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు బంధు, దళిత బంధు ఆపాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మారపు సురేష్, ర్యాకల శ్రీనివాస్, రమేష్, సందీప్, బిక్షపతి, ఆమీర్ పాల్గొన్నారు.

మరొక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



బండకొత్తపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

గుండాల : ఆలేరులో మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. తిరిగి మూడోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, అడ్వకేట్ ఎంఏ రహీమ్, ప్రజా ప్రతినిధులు గోపాల్‌దాస్ భిక్షమమ్మ, పిట్టల హేమలత, జక్కుల భిక్షమయ్య, పాల అబ్బులు, పందుల రేఖ, కుంచాల సుశీల, మండల పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఖలీల్, ఏఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్‌కు ఓటేస్తే మురికి కాల్వలో వేసినట్లేనని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. 60ఏళ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఒక్క చాన్స్ అని వస్తున్నారన్నారు. అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. అధికారంలోకి రాగానే రూ.400లకే గ్యాస్ సిలిండర్, ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఇస్తామన్నారు., కేసీఆర్ పాలనలో ప్రజలకు గౌరవం పెరిగిందన్నార. ఈ కార్యక్రమంలో బీర్ల మహేష్, మాజీ సర్పంచ్ పులేపాక అశోక్, మల్లేష్, కుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాల, సింగారం, మోదుగుకుంట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం సెక్టోరియల్ అధికారి ఎస్.శిల్ప పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి

ఆలేరురూరల్ : ఈనెల 29న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూకంటి అనురాధ, గ్రామశాఖ అధ్యక్షుడు ఎలగందుల వెంకటేష్, ఉపసర్పంచ్ నీల రామన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శాంతినికేతన్ జూనియర్ కళాశాల అటెండర్‌గా పని చేసిన చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఆ కళాశాల 2000-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 31,500ల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోమటి మత్స్యగిరి, మోతె నవీన్‌రెడ్డి, పొన్నగాని రాజు, దొంతుల శ్రీహరి, చేతరాశి వెంకన్న, బయ్యని గిరిప్రసాద్, అశోక్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రానికి ఆవాస గ్రామంగా ఉన్న మల్లెపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పంబాల శంకర్ ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ. 20 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగారం వెంకటేశం, రాదారపు మల్లేశం, మల్గ కుమార్, పోలేపాక శంకర్, సింగారపు లక్ష్మణ్, మల్గ బీరప్ప పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

భువనగిరిరూరల్ : కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతారం, తాజ్‌పూర్, హన్మాపూర్, మన్నేవారిపంపు గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. భువనగిరిలో ఈసారి ఎగిరేది కాంగ్రెస్ జెండానేనన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులు, బీఆర్ఎస్ నుంచి సుమారు 50 మందికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వల్లందాసు ఆదినారాయణ, ఎల్లంల జంగయ్య యాదవ్, ఫకీర్ కొండల్ రెడ్డి, వెంకటేష్, పెద్ద స్వామి, ఎర్ర శ్రీరాములు, నాగయ్య, బాబురావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.తుర్కపల్లి, అక్కంపల్లి గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్దన్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, శ్రీనివాస్, ఆవుల నర్సింహ, గుండ శేఖర్ రెడ్డి,ఎర్ర శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

భువనగిరిటౌన్ : భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాత్రి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు మహ్మద్ అవైజ్‌చిస్తీ, సోమయ్య, బీసుకుట్ల సత్యనారాయణ, సలావుద్దీన్, శ్రీకాంత్, ప్రవీణ్ ఉన్నారు.

వలిగొండ : భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు ఉపేందర్ బాస్,, కాసుల వెంకన్న, కొండూరు సాయి, గంగాపురం సతీష్, పబ్బు లక్ష్మయిష్, బంతిని నాగేస్, నతిని వరుణ్ పాల్గొన్నారు.



భువనగిరిలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు